❖•❖•❖ 49 ❖•❖•❖

# “సమాప్తమైనది!”

*“యేసు ఆ చిరక పుచ్చుకొని, ‘సమాప్తమైనదని’ చెప్పి తల వంచి ఆత్మను అప్పగించెను” (యోహాను 19:30).*

సిలువ మీద యేసు అనుభవించుచుండిన వేదన తగ్గిపోవుచుండగా, పాపులందరి నిమిత్తము పాపాంధకారమై దానిలో నుండి ఆయన బయటకు వచ్చుచు. “టెటెలెస్టాయ్” (“సమాప్తమైనది!”) అని పలికాడు. యేసు ఏమని పలికాడో యోహాను చెప్పుచున్నాడు, అయితే మిగిలిన సువార్తను రచయితలలోని నివేదికలు ఆయన ఆ మాటలు ఎలా పలికాడో మనకు తెలియజెప్పవచ్చును. ఆయన సిలువ మీద నుండి పలికిన చివరి మూడు పలుకులలో నుండి కనీసము రెండు మాటలు “బిగ్గరగా కేకవేయుటతో” పలుకబడినవి (మత్తయి 27:46, 50; లూకా 23:46; మార్కు 15:37 చూడుము). ఆయన తన చివరి పదజాలములను పలుకగలుగునట్లు ఆయన ఆయనలో ఏమాత్రం మిగిలియున్న ఆ శక్తినంతటినీ ఆయన కూడగట్టుకొన్నట్లు అగుపించుచున్నది.

యేసు “టెటెలెస్టాయ్!” అని పలికిన ఒకే పదమున్న మాట అనేక అంగ్ల అనువాదములలో మూడు మాటల్లో: “ఇట్ ఈజ్ ఫినిష్డ్!” అని అనువాదింపబడింది (యోహాను 19:30; NASB; KJV; ASV; NIV). NEB అనువాదములో “ఇట్ ఈజ్ అకంప్లిష్డ్” – అది నెరవేరినది – అని అనువదింపబడింది. *Teleo* అని గ్రీకు పదము టెలెఒ అను గ్రీకు క్రియా పదమునకు ఏకవచనములోను (సింగ్యూలర్), అద్యతన భూతకాలములోను (పర్‌ఫెక్ట్), కర్మార్థకములోను (ప్యాస్సివ్), ప్రథమపురుషలోను (థర్డ్ పర్సన్) ఉన్నది. ఏదో ఒకటి “సాధించబడినది, లేక నెరవేరినది” అను వివరము ఈ పదములోనే ఇమిడియున్నది. అద్యతన భూతకాలములో నున్న

ఈ క్రియాపదము, సాధింపబడి అది సకల యుగములందు సహితము పూర్తిచేయబడినదిగానే నిలిచియుండు పని అని సలహా ఇచ్చును. అద్యతన భూతకాలము వర్తమాన కాలము మరియు భవిష్యత్తులో రానైయున్న అన్ని కాలములపైనను ప్రభావము కలిగియున్న ఒక భూతకాల ప్రకటణయై యున్నది. అత్యదన భూతకాలము యొక్క అర్థములో గల సూక్ష్మమైన భేదమును మరింత స్పష్టంగా వ్యక్తము చేయునట్లు అక్షరార్థముతో చేయబడిన, యంగ్స్ న్యూ టెస్టమెంట్ అనువాదము ఈ పదమును, "అది సమాప్తమైనదై యున్నది"గా వర్ణించుచున్నది.

స్పష్టంగా, ఏదో అతి ముఖ్యమైన, భూమిని వణికించు పర్యవసానము గలది ఏదో, సాధింపబడినది లేక పూర్తిచేయబడినది. ఏదిఏమైనా, అదేమైయున్నదో యేసు నిర్దిష్టంగా చెప్పలేదు. ఈ సంఘటనను ఆయన కేవలము, "అది"తో సూచించుచున్నాడు. అలాగైతే "అది" ఏమైయున్నది?

ఆయన పలికిన మాట సిలువ బాధలో నుండి ఒక తీఋపాటు కలిగినదని అర్థమిచ్చును. సిలువలో ఎదుర్కొన్న సుదీర్ఘమైన అగ్నిపరీక్ష మరియు (ప్రసవ) వేదన ఇప్పుడు ముగిసింది. దాని ఛాయ యేసు శిశువుగా పశువుల తొట్టిలో పరుండి యుండినది మొదలుకొని తన ఇహలోక ప్రేషణాంతము వరకును ఆయన మీద ఉండినది. ఆయన ఇహలోకములో జీవించి యుండిన ప్రతి రోజు, తన హృదయములో సిలువను మోయుట ఆయనకు అగత్యమైన అంశమై యుండినది. యేసు ముందర ఆయనను భయపెడుతున్నట్లు అగుపించుచుండిన సిలువ మరణము ఆయనపై మోపుచుండిన పెత్తనం చెలాయించు ఒత్తిడిని ఏ మర్త్యుడును ఊహించుకొనలేదు. ఆయన సిలువ మీద నుండి, "సమాప్తమైనది!" అని కేక వేయనంతవరకు ఆయన పాపము యొక్క భయంకరమైన తీర్పును భరించవలసి యుండునను గ్రహింపు లేకుండా ఎన్నడూ ఉండలేదు.

*ప్రవక్తలు ముందుగా పలికిన ప్రవచనములు పూర్తిగా నెరవేరినవని ఈ మాట అర్థమిచ్చుచున్నది.* ఆయన పాత నిబంధన లేఖనములను నెరవేర్చాడని అందరూ విని అర్థంచేసికొనునట్లు ప్రకటించుచుండెను. ఆయన కొరకు ఏర్పాటై యుండిన దేవుని నిత్య సంకల్పమును ఆయన నెరవేర్చాడు. ఆయన పునరుత్థానమైన తరువాత మొదటి ఆదివారం సాయంకాల సమయంలో తన అపొస్తలులను మరియు శిష్యులను కలిసికొనినప్పుడు, "మోషే ధర్మశాస్త్రములోను ప్రవక్తల గ్రంథములలోను, కీర్తనలలోను నన్ను గూర్చి వ్రాయబడినవన్నియు నెరవేరవలెనని నేను మీ యొద్ద ఉండినప్పుడు మీతో చెప్పిన మాటలు నెరవేరినవి" అని ఆయన వారికి చెప్పుటకు ఆరంభించాడు (లూకా 24:44). "క్రీస్తు ఈలాగు శ్రమపడి తన మహిమలో ప్రవేశించుట అగత్యము కాదా?" అని ఎమ్మాయు గ్రామమునకు వెళ్లుచుండిన ఇద్దరు శిష్యులకు ఆయన చెప్పాడు (లూకా 24:26). "సమాప్తమైనది!" అని పలుకుట ద్వారా యేసు సిలువను గూర్చి ప్రవక్తలు పలికిన ప్రవచనములన్నిటి నెరవేర్పును ప్రకటించాడు.

*ఆయన మాట పాపము మరియు మరణముపై ఆయన సాధించిన విజయమును తెలియజేయుచున్నది.* ఆయన మాట విజయీభవమైన ఒక మాటయై యున్నది. ఇప్పుడు దాని బాధ అంతా తొలగిపోయింది, దాని నెరవేర్పులన్నీ పూర్తయ్యాయి, ఇప్పుడు దానిపై సాధించిన విజయమును ఘోషించవచ్చును. ఆస్వాల్డ్ చేంబర్స్ ఇలా వ్రాస్తున్నాడు, "నీవు క్షమింపబడవలెనను నీ వాదనను దేవుడు మనలను ప్రేమించుచున్న మన తండ్రి గనుక ఆయన మనలను క్షమిస్తాడను అభిప్రాయముపై ఎన్నడూ అల్లవద్దు, అది యేసు క్రీస్తు నందు

బయలుపర్చబడిన దేవుని సత్యమునకు పరస్పరము విరుద్ధమైనదౌతుంది."[1] ఈయన గారు చెప్పింది నిజమే, ఏలయనగా యేసు మన పాపములను ఆయనపై వేసికొని సిలువకు మోసికొనివెళ్లి తన మరణము ద్వారా విమోచనా క్రయధనము చెల్లించినందువలననే దేవుడు మన పాపములను క్షమిస్తాడు. మానవ మాటలు వివరించగలిగిన దాని కంటే ఎంతో ఎక్కువగా దేవుడు మనలను ప్రేమిస్తున్నాడు, కానీ యేసు సిలువపై చేసిన పాప పరిహారార్థ బల్యర్పణ ద్వారా మాత్రమే ఆయన మనలను క్షమిస్తాడు.

ఇప్పుడు ఆయన యొద్దకు విధేయతతో కూడిన విశ్వాసంతో వచ్చు సమస్త జనులకును రక్షణ సమకూర్చబడియున్నదని దేవుడు ప్రకటించాడు. దేవాలయపు తెరను పైనుండి క్రిందకు చించుట ద్వారాను మహా భూకంపము చేత భూమిని కంపింపజేయుట ద్వారాను ఆయన మానవాళితో వ్యవహరించు విధానములో గల మార్పు గూర్చి సంకేతించాడు. ఈ భూమిని సమాధులను తెరచింది – మరియు యేసు పునరుత్థానుడైన తరువాత, మృతులలో నుండి లేపబడినవారందరు యెరూషలేములోనికి ప్రవేశించారు.

ప్రపంచ చరిత్రలో లిఖించబడిన ఏ మాటయు ఇంత విస్తృతమైన పర్యవసానము కలిగించు ప్రభావమునుగాని లేదా సిలువ మీద నుండి పలికిన ఆరవ పలుకు కలిగియుండిన దాని కంటె ఎక్కువ శక్తినిగాని కలిగియుండలేదు. "యేసు క్రీస్తు మరణము దేవుని మనస్సు మరియు సంకల్పమే చరిత్రలో నెరవేరుటయై యున్నది. యేసు క్రీస్తును హతసాక్షిగా చూచుటకు వేరే తావు లేదు. ఆయన మరణము ఆయనకు సంభవించినదేదో ఒకటి కాదు – ఎవరైనా గాని నిరోధించగలిగియుండినదేదో ఒకటి కాదు. ఆయన వచ్చిందే మరణించడానికి."[2] "సమాప్తమైనది!" అని ఆయన చెప్పినప్పుడు, ఆయన జీవితములపై సిలువ చెలాయించుచుండిన పెత్తనం ముగిసిందని, ప్రవక్తలు పలికిన ప్రవచనములన్నియు పూర్తయ్యాయని, సాతాను, పాపము మరియు మరణము యొక్క అధినివేశం జయించాడనియు ఆయన ప్రకటించాడు. "అయినను మన ప్రభువైన యేసు క్రీస్తు మూలముగా మనకు జయము అనుగ్రహించుచున్న దేవునికి స్తోత్రము కలుగును గాక" (1 కొరింథీయులకు 15:57).

❖◆❖◆❖

*యేసు, "సమాప్తమైనది!" అని కేక వేశాడు గనుక ఇప్పుడు మనము రోమీయులకు 8లో పౌలు అలంకారయుక్తంగా అడిగిన ప్రశ్నలను; "దేవుడు మన పక్షమున నుండగా మనకు విరోధి యెవడు?" (వ 35ఎ) మొదలైన ప్రశ్నలను సంపూర్ణ ఆత్మ విశ్వాసంతో ఉచ్చరింపగలము.*

---

సూచన

[1]Oswald Chambers; quoted in *His Passion: Christ's Journey to the Resurrection* (N.p.: Integrity Publishers, n.d.), 318. [2]Ibid.